క్లుప్తంగా

నేడు 'డయల్ యువర్ డీఎం'

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణికుల సమస్యలు, సలహాలను తీసుకునేందుకు శనివారం 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు ఉంటుందని, 9959226398 నంబర్ ఫోన్ తమ సలహాలు, సమస్యలు, అభిప్రాయాలను తెలియజేయాలన్నారు.

అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణ రేపు

మిర్యాలగూడ : మండలంలోని సుబ్బారెడ్డిగూడెంలో ఏర్పాటుచేసిన బీఆర్.అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలను ఈనెల 23న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆవిష్కరించనున్నట్లు అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మంద శివ తెలిపారు. శుక్రవారం గ్రామంలో కరపత్రాలను విడుదలజేసి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ ఖాశీం, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మచ్చ సుమన్, కందుల కిరణ్, ఆదిమల్ల నాగేష్, పాపయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి సీఐగా రాఘవేందర్‌రెడ్డి



కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి సీఐగా రాఘవేందర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కాగా ఇక్కడ సీఐగా పని చేసిన శ్రీనివాస్ డీఎస్పీగా పదోన్నతి పొందిన విషయం విదితమే. ఇదిలా ఉంటే కొండమల్లేపల్లి సీఐగా బాధ్యతలు స్వీకరించిన హైదరాబాద్‌లోని ఐజీ కార్యాలయం నుంచి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : మహనీయుల స్ఫూర్తితో యువత సమాజ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కస్తూరి ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ గుడిపాటి కోటయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో గల మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయానికి ఆ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణకు చెందిన మహనీయులు 16మంది చిత్రపటాలను గ్రంథాలయ నిర్వాహకులు సుధకార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ యువత పోటీ పరీక్షల్లో విజయం సాధించడంతో పాటు తనతో ఉన్న సమాజాభివృద్ధిలో కూడా తోడ్పాటును అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తికొండ సుదర్శన్, జనార్దన్ ఉన్నారు.

బీఎస్పీ మహిళా సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఎస్పీ నాయకులు

చింతపల్లి : ఈనెల 30న దేవరకొండలో నిర్వహించనున్న బీఎస్పీ మహిళా సదస్సు ప్రచార పోస్టర్‌ను శుక్రవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బీఎస్పీ మండల అధ్యక్షుడు మొగిలయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సదస్సుకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా కన్వీనర్ లలిత, రాజారావు, భరత్, సైదులు, మధు, వెంకటేశ్, శ్రీకాంత్, అంబేడ్కర్, శ్రీశైలం, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే



కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బాలునాయక్

పెద్దఅడిశర్లపల్లి : రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం పెద్దఅడిశర్లపల్లి మండలంలోని ఘనిపల్లి గ్రామంలోని వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ చేరుతున్న వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఏవీరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జీసీ సెల్ మండల అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, యల్లయ్య, సతీష్‌రెడ్డి, రాంసింగ్ నాయక్, శివ, లక్ష్మణ్‌నాయక్, పాల్గొన్నారు.

రోడ్లపైనే ఆస్పత్రి వ్యర్థాలు

- డాక్టర్స్ కాలనీల్లో పారిశుధ్యం అస్తవ్యస్తం
- వీధుల్లో పారుతున్న మురుగు
- దుర్వాసనతో ప్రజల ఇక్కట్లు



వీధుల్లో పారబోసిన వ్యర్థాలు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలో ప్రతి నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో డాక్టర్స్ కాలనీ ఒకటి. కాలనీలో ఏర్పాటు చేసిన అనేక ప్రైవేట్ ఆస్పత్రులకు పట్టణ నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు వస్తుంటారు. అసలే అనారోగ్యంతో వచ్చే రోగులకు డాక్టర్స్ కాలనీలో అపరిశుభ్రంగా ఉన్న వీధులు దర్శనమిస్తాయి. దీంతో కాలనీలో అడుగు పెడితే ఉన్న రోగం ఇంకా పెరుగుతుందేమోనని అక్కడికి వచ్చే రోగులతో పాటు పట్టణ ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ కాలనీలో డ్రైనేజీ నీరు కాలనీ రోడ్లపై పారుతుండటంతో కాలనీలో వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో వర్షపు నీటితో కలసి డ్రెయినేజీ నీరు రోడ్లపై పారుతూ దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో ఈ కాలనీకి వస్తే ముక్కు మూసుకోవలసిందే అని రోగులు, వారి సహాయకులు వాపోతున్నారు. మున్సిపల్ సిబ్బంది ప్రతి రోజు డ్రెయినేజీలను శుభ్రం చేయకపోవడం తోనే రోడ్లపై మురుగు పారుతుందని కాలనీ వాసులు పేర్కొంటున్నారు.

డంపింగ్ యార్డులా వీధులు..

కాలనీలోని ఆస్పత్రుల నుంచి చెత్తను సేకరించేందుకు మున్సిపల్ ట్రాక్టర్ సకాలంలో రాకపోవడం, ఒక్కోసారి రోజుల తరబడి కూడా చెత్తను తీసుకెళ్లకపోవడంతో పలు ఆస్పత్రుల్లో నుంచి వచ్చే చెత్తను కాలనీలో రోడ్డుపక్కనే వేస్తున్నారు. దీంతో ఆ ప్రాతం డంపింగ్ యార్డ్‌ను తలపిస్తుంది. దీంతో ఆ రోడ్డు గుండా వెళ్లాలంటేనే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా కాలనీలోని పలు ల్యాబ్‌ల నుంచి వ్యర్థాలు, బ్లడ్ ట్యూబ్‌లు, నీడిల్స్ వంటి ఉపయోగించిన సిరంజీలు రోడ్డుపైనే వస్తున్నారు. దీంతో కాలనీలో నడిచి వెళ్లే వారికి గుచ్చుకున్న సంఘటనలున్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఒక్కోసారి ఉపయోగించిన నీడిల్స్‌ను నిర్లక్ష్యంగా చెత్తలో పారవేస్తే అవి గుచ్చుకుని జబ్బులు వచ్చే అవకాశం ఉన్నా పలువురు నిర్లక్ష్యంగా వాటిని రోడ్లపైనే వేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, కోరుతున్నారు.

కాలనీలోకి వెళ్లలేకపోతున్నాం



డాక్టర్స్ కాలనీలో పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉంది. రోడ్డుపైనే మురుగునీరు పారుతోంది. దీంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతుంది. కాలనీలోకి వెళ్లాలంటే ముక్కు మూసుకుని పోవాలసిన పిరిస్థితి ఉంది. రెండు రోజులుగా వర్షాలు వస్తుండటంతో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంది. కాలనీలో ఎక్కడ చూసినా వాడిన సిరంజీలు కనిపిస్తున్నాయి. పొరపాటున అవి గుచ్చుకుంటే ఏ రోగం వస్తుందో అనే భయం ఉంది. అధికారులు స్పందించి డాక్టర్స్ కాలనీలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలి.

– ఉబ్బపల్లి కృష్ణ, మిర్యాలగూడ

దళితుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : దళితుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేరెడుగొమ్ము మండలానికి చెందిన ఆరుగురికి ఎస్సీ కార్పొరేషన్ కింద మంజూరైన రూ.3లక్షల చెక్కులను ఎమ్మెల్యే అందజేసి మాట్లాడారు. దళిత బంధుతో దళితుల కుటుంబాల్లో సరికొత్త కాంతులు తీసుకొచ్చిందన్నారు. అంబేడ్కర్ ఆశయాలకు రూపం కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరెడుగొమ్ము ఎంపీడీఓ ఝాన్సీలక్ష్మిబాయి, నాయకులు లోకసాని తిరుపతయ్య, ముక్కమల బాలయ్య, ముత్యాలమ్మ, రాములు, పల్స వవెంకటయ్య, వడ్త్య బాలు, కుంభం నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సైదులు

మాడుగులపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో హరితహారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులు ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. కల్వలపాలెం, కుక్కడం, నారాయణపురం తదితర గ్రామాల్లో పంపిణీ కొనసాగింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హరితహారం కార్యక్రమంలో ప్రజలంతా స్వచ్ఛందంగా భాగస్వాములవ్వాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచులు గడ్డమీది సైదులు, అలుగుబెల్లి గోవిందరెడ్డి, ఆవుల అనిత, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను రైతులు తిప్పికొట్టాలి



రైతువేదిక ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : వ్యవసాయానికి 24గంటల విద్యుత్ అవసరం లేదని, 3గంటలు సరిపోతుందని మాట్లాడిన రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను రైతులందరూ తిప్పికొట్టాలని ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన రైతు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు కేవలం 7, 8 గంటలు అది కూడా రాత్రి సమయంలో ఇచ్చి రైతులను బలిగొన్నారని ఆరోపించారు. అంతకుముందు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై రైతువేదిక ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు ఏడుకొండలు, నాయకులు శ్రీనివాస్, భిక్షానాయక్, యాదగిరి, విజయలక్ష్మీ, జగదీష్, లింగయ్య సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు పకడ్బందీగా చేపట్టాలి



త్రిపురారం : అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ కేసీ ప్రమీలా



నిడమనూరు : మొబైల్ వాహనం ద్వారా ఈవీఎంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

వేములపల్లి : మండల పరిధిలోని ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, బీఎల్‌ఓ యాప్ తదితర విషయాలపై మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం బీఎల్‌ఓలకు, సూపర్‌వైజర్స్‌కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీఓ చెన్నయ్య ఈ కార్యక్రమంలో వారికి అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. స్పెషల్ సమ్మరి రివిజన్ –2ను ఏర్పాటు చేసి బీఎల్‌ఓలకు మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు. ప్రతి బీఎల్‌ఓ ఆయా ప్రాంతంలో ఉన్న అన్ని విషయాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫాం–6, 7, 8లకు సంబంధించిన ఓటర్ల నమోదుపై అవగాహన ఏర్పరుచుకోని క్షేత్ర స్థాయిలో ఎటువంటి తప్పులు లేని ఓటర్ల జాబితాను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీలాల్దార్ వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు గుడిపాటి కోటయ్య, జనార్దన్, సైదిరెడ్డి, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది నిర్మల, ఆర్ఐ మహేందర్‌రెడ్డి, ఫాతిమా, జైపాల్, లక్ష్మీ సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : ఓటరు నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య సూచించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం బీఎల్‌ఓలు, పరిశీలకులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ శివశంకర్, శిక్షణ అధికారులు శ్రీను, రామచంద్రు, సైదులు, వెంకట్‌రెడ్డి, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : గ్రామాల్లో బీఎల్‌ఓలు బాధ్యతగా ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం 18 ఏళ్లు నిండి ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని తహసీల్దార్ కేసీ ప్రమీలా అన్నారు. శుక్రవారం మండలంలోని కంపాసాగర్ మోడల్ స్కూల్‌లో ఓటరు నమోదు, మార్పులు చేర్పులు, విధులు, బాధతలు తదితరాలపై బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కేసీ ప్రమీలా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సైదులు, ఆర్ఐ ఝాన్సీ, జూనియర్ అసిస్టెంట్ నర్సింహ, అంగన్‌వాడీ టీచర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన

నిడమనూరు : ఎన్నికల్లో ఓటువేడానికి వినియోగించే ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమానికి శుక్రవారం మండల కేంద్రంలో అధికారులు శ్రీకారం చుట్టారు. మొబైల్ డెమోన్‌స్ట్రేషన్ వ్యాన్‌లో ఈవీఎం ఉంచి నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఓటర్లకు అవగాహన కల్పించనున్నారు. నిడమనూరు తహసీల్దార్ కార్యాలయంలో ఒక ఈవీఎం ఉంటుంది. మరో ఈవీఎం మొబైల్ వ్యాన్‌లో ఉంటుంది. మొబైల్ వ్యాన్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తిరుగుతూ గ్రామీణ ఓటర్లకు ఈవీఎం ద్వారా ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పించనున్నారు. మొబైల్ వ్యాన్ వెంట ఆర్ఐ శంకర్ (అనుముల), సీలసీ బాలు, ఒక కానిస్టేబుల్‌తో పాటు ముగ్గురు ఉంటారు. మండల కేంద్రంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఈవీఎంలో నామూనా ఓటు వేశారు. కార్యక్రమంలో ఎన్నికల డీటీ హరికృష్ణ, సీనియర్ అసిస్టెంట్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా మొక్కల పెంపకం చేపట్టాలి



మొక్క నాటుతున్న ఎంపీపీ పాండమ్మ

త్రిపురారం : ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కల పెంపకం చేపట్టాలని ఎంపీపీ అనుముల పాండమ్మ అన్నారు. శుక్రవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెలో ఉండడంతో వీదుల్లో చెత్తా చెదారం పేరుకపోకుండా తగిన ఏర్పాట్లు చేసుకొని పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, ఎంపీఓ బిక్షం రాజ్, సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో వసతులు కల్పించాలి

మిర్యాలగూడ టౌన్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లల్లో మౌలికవసతులు కల్పించాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలను టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పలు హాస్టళ్లల్లో సరిగా మంచినీటి వసతి, బాతు రూమ్‌లు, టాయిలెట్లు కూడా సరిగా లేవన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రూపావత్ రమేష్‌నాయక్, నవీన్, సంపత్, సందీఫ్, రఘు, హరి, బాలునాయక్, రాజేష్‌నాయక్, నవీన్‌నాయక్, చందు, శ్రీరామ్ పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి



మిర్యాలగూడ : ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

మిర్యాలగూడ : మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించి శాంతిని నెలకొల్పాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి , టీటీఎఫ్ నాయకులు ప్రభాకర్, అన్నారు. శుక్రవారం మణిపూర్‌లో జరుగుతున్న హింసను ఖండిస్తూ బంజారా, గిరిజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కార్యాలయంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతు దశరథనాయక్, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవినాయక్, ఇస్లావత్ సైదానాయక్, సిద్దునాయక్, జ్వాలా వెంకటేశ్వర్లు, చేగొండి మురళియాదవ్, గణేష్, గోపి, రవినాయక్, నారాయణరెడ్డి, రామయ్య, పున్నమ్మ, స్వర్ణలత, జోసెఫ్, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి ఘటనకు మణిపూర్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని, వెంటనే ఆ ప్రభుత్వాన్ని కేంద్రం బర్తరఫ్ చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, కులవివక్ష పోరాట సమితి రాష్ట్ర నాయకులు రెమడాల పరశురాములు అన్నారు. శుక్రవారం మణిపూర్ ఘటనపై ఐద్వా, డీవైఎఫ్ఐ, కెవీపీఎస్, తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కోడిరెక్క మల్లయ్య, పాదూరి గోవర్ధని, ఊర్మిళ, నాగేశ్వర్‌రావు, ఆశీర్వాదం, పాపారావు, శివ, ఆదాలు, మున్నిభేగం ఉన్నారు.

ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన

మణీపూర్ ఘటనకు బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరుతూ పాస్టర్స్ ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. వీరి నిసరసనకు ఎంసీపీఐయూ రాష్ట్ర నాయకులు మట్టయ్య, సైదమ్మ, కాశి, గోపి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు విల్సన్ ఇమ్యానియల్, ఆరుణోదయ, రవి, మాదాసు బెంజిమన్, శామ్, దయాకర్, స్టీఫెన్, యాకోబు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె



చింతపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

మిర్యాలగూడ : పంచాయతీ కార్మికులు సమ్మెకు శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు తక్కెళ్లపల్లి శ్రీనివాస్, మచ్చ వెంకన్న, మేకల రాంబాబు, మచ్చ మధుసూదన్, పంచాయతీ కార్మకులు తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : తమ డిమాండ్లు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. అలాగే పట్టణంలో కార్మికులు భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, డ్రై వర్లు, కారోబార్లకు కనీస వేతనాలు అందించడం లేదని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి నాయకులు జూలూరి వెంకట్రాములు, మల్లయ్య, వీరయ్య, బొడ్డుపల్లి అయోధ్య, నరసింహా, అంజమ్మ, వెంకటమ్మ, దేవరాజ్, అంజమ్మ, ఇద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లను నెరవేర్చాలి

త్రిపురారం : గ్రామాల్లో పని చేస్తున్న పంచాయతీ కార్మికుల న్యాయమైన డియాండ్లను నెరవేర్చాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పోలె సాంబయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం త్రిపురారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కార్మికులు వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సురేష్, ముత్తమ్మ, అల్లాడి శ్రీను, సైదులు,ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పెంటయ్య, గండమ్మ, భద్రమ్మ , తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : న్యాయమైన డిమాండ్లను నెవరేర్చాలని కోరుతూ జీపీ కార్మికులు చేపట్టిన నిరవదిక సమ్మెకు శుక్రవారం మహాజన సోషలిస్టు పార్టీ(ఎంఎస్‌పీ) నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆడెపు నాగార్జున మాదిగ మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు కె.మంగారెడ్డి, కార్యదర్శి ప్రభాకర్, నాయకులు రాజారావు, శ్రీనునాయక్, కృష్ణ, సైదులు, ఏసు, బిక్షం యాదమ్మ పాల్గొన్నారు.

గుర్రంపోడు : గ్రామ పంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలనే సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేస్తున్న కార్మికులు సమ్మెకు శుక్రవారం బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో బీఎస్పీ సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు తంగెళ్ల సత్యనారాయణ రాజు, మండల శాఖ అధ్యక్షుడు కొమ్ము రమేష్ , ఉపాధ్యక్షుడు ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

చింతపల్లి : ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారంతో 16వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి సైదులు కార్మికులు యాదయ్య, నర్సింహా, అలివేలు, కృష్ణమ్మ, లలిత, జంగమ్మ, సాలమ్మ, పాల్గొన్నారు.

మాడుగులపల్లి: పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ నాయకుడు, మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి మండిపడ్డారు. తమ డిమాండ్ల సాధన కోసం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు శుక్రవారం మద్దతు ప్రకటించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి ఎంపీపీ సునీత కృపయ్య, మాజీ సర్పంచులు రవీందర్‌రెడ్డి, నాగమణి మధు, కుక్కడం ఎంపీటీసీ రాధమాధవరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడి తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌రెడ్డి, అప్పారెడ్డిలు చేసిన సేవలు మరువలేనివి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

మిర్యాలగూడ : జిన్నా శ్రీనివాస్‌రెడ్డి, చల్లా అప్పారెడ్డిలు మండల విద్యాధికారులుగా ఉన్న సమయంలో యూటీఎఫ్‌కు చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక టీచర్స్ భవన్‌లో యూటీఎఫ్ పూర్వ నాయకులు, రిటైర్డ్ మండల విద్యాధికారులు జిన్నా శ్రీనివాస్‌రెడ్డి, చల్లా అప్పారెడ్డిల సంస్మరణ సభ నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. శ్రీనివాస్‌రెడ్డి, అప్పారెడ్డిలతో తమకున్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టాప్రా (తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షుడు జగదీశ్‌చంద్ర, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, బక్కా శ్రీనివాసచారి, మోర్తాల శ్రీనివాస్, అడావత్ చినవెంకన్న తదితరులు పాల్గొన్నారు.


వ్యాయామ ఉపాధ్యాయ మండల కమిటీ ఎన్నిక

హాలియా : అనుముల మండల వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో 2023–24 విద్యా సంవత్సరానికిగాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వ్యాయామ ఉపాధ్యాయ మండల అధ్యక్షుడిగా మేగావత్ మంగ్యానాయక్, ప్రధాన కార్యదర్శిగా ఐతగాని శివాజీ, గౌరవ సలహాదారుగా చెన్నుపాటి డోమినిక్, గౌరవ అధ్యక్షుడిగా యడవెల్లి రాంబాబు, ఉపాధ్యక్షులుగా వల్లందాసు సురేష్, నేటిగంటి అనిల్, కోశాధికారిగా పిల్లి నరేష్‌తో పాటు కార్యవర్గ సభ్యులుగా రమేష్, సైదులు, పరమేష్, చంద్రశేఖర్, సాయిరాం, రవి, రాజేష్, శ్రీను, చంద్రశేఖర్, నాగరాజు, లింగస్వామి, లక్ష్మణ్‌ను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడారు. సంఘం బలోపేతానికి కలసికట్టుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు

బీమా చెక్కు అందజేత



బీమా చెక్కు అందజేస్తున్న సంపత్‌కుమార్

హాలియా : గుర్రంపోడు మండలంలోని మక్కపల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడంతో ఆ పార్టీ బీమా పథకం కింద మంజూరైన రూ. 2లక్షల చెక్కును బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్ శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మక్కపల్లి గ్రామ సర్పంచ్ బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కల్తీ విత్తనాలు అరికట్టాలి

మిర్యాలగూడ : నియోజకవర్గ పరిధిలోని ఎరువుల దుకాణాల్లో కల్తీ విత్తనాలను విక్రయిస్తున్నారని, వెంటనే వాటిని అరికట్టాలని ఎస్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం వ్యవసాయశాఖ మిర్యాలగూడ డివిజన్ ఏడీఏకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. వ్యవసాయాధకారులు స్పందించి ఎరువుల, విత్తనాల దుకాణాల్లో దాడులు చేపట్టి వాటని అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ, రాము, పవన్, వెంకీ, దత్తు పాల్గొన్నారు.



ఏడీఏకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

లయన్స్ క్లబ్ సేవలను విస్తరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ చెన్నయ్య

మిర్యాలగూడ టౌన్ : లయన్స్‌క్లబ్ సేవలను విస్తరించాలని ఆర్డీఓ బి. చెన్నయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని రామచంద్రాగూడెం వద్ద టీకేవీ రంగాచార్యులు–రంగనాయకమ్మ లయన్స్ కంటి ఆస్పత్రిలో శస్త్ర చికిత్స చేసుకున్న వారికి కళ్లద్దాలు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆర్డీఓ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అలాగే గ్రామాల్లో విస్తృతంగా కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి దృష్టిలోపాలున్న వారిని గుర్తించి వారికి కంటి ఆపరేషన్లు, అద్దాలను అందజేయాలన్నారు. ఆస్పత్రి స్థాపించిన అనతి కాలంలోనే నాలుగువేల మందికి కంటి ఆపరేషన్లు చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. లయన్స్ కంటి ఆస్పత్రి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆర్డీఓ చెన్నయ్యను లయన్స్‌క్లబ్ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ప్రతినిధులు ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కర్నాటి రమేష్, డాక్టర్ జాడీ రాజు, మాశెట్టి శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, బిఎం నాయకుడు తదితరులున్నారు.